# నవతరం

RNI NO. APTEL/2014/58326

తెలుగు దినపత్రిక

సంపుటి : -13 సంచిక : 142 ఎడిషన్ ఇన్‌ఛార్జ్ : నవచైతన్య శిరిగిరి

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం రాజమండ్రి

04-04-2026 శనివారం వెల : 1 /- పేజీలు : 4


# గ్యాస్ సంక్షోభం గరళం... నిలిచిపోయిన జీవనం!



- సిలిండర్ కోసం ఉదయం నుంచే క్యూల్లో జనాలు
- 15 రోజులు డెలివరీ లేదు ఇళ్లలో వంటలు స్తంభనం
- బ్లాక్‌లో 2500కి సిలిండర్ దందా
- హోటళ్లు మూత... వీధిన పడుతున్న కార్మికులు
- సిలిండర్ ఉంటేనే వ్యాపారం... 2500 లేకుంటే షట్టర్ డౌన్!
- అధికారుల నిర్లక్ష్యం పై జిల్లావ్యాప్తంగా ఆగ్రహం

**నవతరం ప్రతినిధి శ్రీకాకుళం**

జిల్లాలో గ్యాస్ సంక్షోభం భగ్గుమంటోంది. సిలిండర్ కోసం ప్రజలు తెల్లవారుజామున నుంచే క్యూల్లో నిలబడుతున్నా, చేతికి దొరుకుతుందో లేదో అనేది సందేహంగా మారింది. ముందుగానే బుకింగ్ చేసిన వినియోగదారులకు సైతం 10 నుంచి 15 రోజుల పాటు డెలివరీ లేకపోవడంతో ఇళ్లలో వంటలు స్తంభించిపోయాయి. పట్టణం, గ్రామం తేడా లేకుండా ఎక్కడ చూసినా ఇదే దృశ్యం కనిపిస్తోంది.

ఈ కొరతను ఆసరాగా చేసుకుని కొందరు బ్లాక్ మార్కెట్‌కు తెరలేపారు. సాధారణ ధర కంటే రెట్టింపు2500 వరకు చెల్లిస్తేనే సిలిండర్ దొరికే పరిస్థితి నెలకొంది. అవసరం చేత ప్రజలు అధిక ధరలు చెల్లించి కొనాల్సి వస్తోంది.

గ్యాస్ కొరతతో చిన్న వ్యాపారాలు, హోటల్ రంగం కుదేలవుతోంది. "సిలిండర్ ఉంటేనే హోటల్ ఓపెన్, లేకుంటే షట్టర్ డౌన్" అన్న పరిస్థితి నెలకొంది. ఇప్పటికే అనేక హోటళ్లు మూతపడ్డాయి. దీనివల్ల వంటమాస్టర్లు, సర్వర్లు, కార్మికులు ఉపాధి కోల్పోయి నరకయాతన అనుభవిస్తున్నారు.

ఇంతటి సంక్షోభం నెలకొన్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోంది. సరఫరా లోపాలు, పర్యవేక్షణ లేకపోవడం వల్లే పరిస్థితి అదుపు తప్పిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వెంటనే సరఫరా పునరుద్ధరించి, బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే జిల్లాలో పెద్దఎత్తున ఆందోళనలు చెలరేగే సూచనలు కనిపిస్తున్నాయి.

## మాజీ సైనికులకు కిమ్స్ సేవలు త్వరలో

- ECHS ఎంప్యానల్మెంట్‌కు కిమ్స్ శ్రీకాకుళం సిద్ధం
- అవగాహన సదస్సుతో సేవల వివరాలు

2లో



## పాతపట్నంపై వంతెనకు 15 కోట్లు అదనంగా

- జాతీయ రహదారి పనులకు కేంద్రం అనుమతి
- రూపకల్పన మార్పుతో భక్తులకు సౌకర్యం
- పనులు వేగవంతం చేస్తామని కేంద్ర మంత్రి హామీ



**నవతరం -పాతపట్నం**

పాతపట్నం వద్ద నిర్మాణంలో ఉన్న పైవంతెనకు అదనంగా 15 కోట్ల రూపాయలు మంజూరైనట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. నరసన్నపేట--పాతపట్నం మార్గంగా ఒడిశాను కలిపే జాతీయ రహదారి పనులకు ఇది ఉపయోగపడనుంది.

శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి ఆలయం వద్ద నిర్మాణంపై వచ్చిన -మిగతా 2లో

## నేషనల్ ఛాంపియన్‌కు ఎమ్మెల్యే అభినందనలు

- పవర్ లిఫ్టింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన పలాస యువతి
- ప్రోత్సాహం అందిస్తామని ఎమ్మెల్యే హామీ

2లో



## అమరావతికి చట్టబద్ధత... రాజ్యాంగ విజయ ఫలితం

- పార్లమెంట్ ఆమోదం అంబేద్కర్ రాజ్యాంగ గొప్పతనం
- రైతుల త్యాగంతో సాధ్యమైన రాజధాని
- వైసీపీ వాకౌట్‌పై విమర్శలు
- ఏపీ విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పి.ఎం.జె. బాబు

2లో



## అమరావతి చట్టబద్ధత... ఆంధ్రుల ఆత్మగౌరవానికి గెలుపు

- పార్లమెంట్ సాక్షిగా అమరావతికి మద్దతు
- వైసీపీ వాకౌట్‌పై తీవ్ర విమర్శలు
- భవిష్యత్తు తరాలకు బంగారు బాట అని వ్యాఖ్య
- తెలుగుదేశం పార్టీ నాయకుడు మాదారపు వెంకటేష్

2లో




## బీసీల హక్కుల కోసం 'ధర్మ దీక్ష'



- ఏప్రిల్ 11 నుంచి రామచంద్ర యాదవ్ ఆమరణ నిరాహార దీక్ష
- ప్రభుత్వం స్పందించకపోవడంతో పోరాటానికి సిద్ధం
- బీసీ హక్కుల సాధనకై రాష్ట్రవ్యాప్త మద్దతు పిలుపు

2లో

ఎడిటోరియల్

# ఈ దోపిడీకి కళ్లెమెప్పుడు?

మరో రెండున్నర నెలల్లో కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఫీజులు ఎలా ఉంటాయన్న ఆందోళన విద్యార్థుల తల్లిదండ్రుల్లో మొదలైంది. ఇప్పటికే ప్రయివేటు, కార్పొరేట్ స్కూల్స్‌లో ఫీజులు పెంచుతున్న సంకేతాలు యాజమాన్యాల నుంచి తల్లిదండ్రులకు అందాయి. పరిస్థితులు ఎలా ఉన్నా యాజమాన్యాలు ఏడాదికోసారి 20 నుంచి 30 శాతం ఫీజులు పెంచేస్తున్నాయి. నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఫీజుల భారం లేకుండా చేస్తామని గత సర్కార్ కమిటీల పేరిట సాగదీసింది. ప్రస్తుత ప్రభుత్వం గద్దెనెక్కి రెండేం డ్ల దాటినా ఫీజుల దోపిడీని అరికట్టలేకపోయింది. ఇది వచ్చే విద్యాసంవత్సరానికైనా అమల్లోకి వస్తుందా అన్నది సంశయంగానే ఉంది. దీనిపై స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.
రాష్ట్రంలో విద్యా సంవత్సరం అంటే ఫీజుల దోపిడీ అన్నట్టుగా మారింది. ఇంజినీరింగ్ విద్యకు అత్యధిక వార్షిక ట్యూషన్ ఫీజు రూ.1.83 లక్షలు. అదే పాఠశాల విషయానికి వస్తే కార్పొరేట్ స్కూళ్లలో రూ.5 లక్షలు! పటాన్‌చెరు ప్రాంతానికి చెందిన ఓ పాఠ శాల కొద్దిరోజుల క్రితం పాఠ్యపుస్తకాల ధరలను రూ.18 వేలకు పెంచింది. అలాగే పేరొందిన ప్రముఖ విద్యా సంస్థలు ఆరో తరగతి ఫీజును అమాంతం 30 వేల రూపాయలు అదనంగా పెంచాయి! దీన్ని సాకుగా చూపెడుతూ కొన్ని యాజమాన్యాలు 'మా దగ్గర ఫీజు తక్కువగా ఉంది. బయట చూడండి మీకే తెలుస్తుంది' అంటూ ఏదో తక్కువ చేస్తున్నట్టు నటిస్తూ అందినకాడికి దండుకుంటు న్నాయి. ఇలాగైతే సామాన్యుల పిల్లలకు విద్య అందేనా? ఈ దోపిడీకి కళ్లెమెప్పుడు? ఈ ప్రశ్నే తల్లిదండ్రుల గుండెలో ఇప్పుడు ఒక ఆందోళనగా ఉంటోంది. ఇంత బహిరంగంగా ఫీజుల్ని పెంచుతుంటే, ప్రభుత్వ పెద్దల కట్టడి చేసే చర్యలు మాటలకే పరిమితం కావడం శోచనీయం. ప్రభుత్వం ఏడాది క్రితమే ఫీజుల నియంత్రణకు చట్టం తెచ్చేందుకు బిల్లు నమూనా సిద్ధమైనప్పటికీ, దానిపై ఇంకా స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో అనేక అంశాలపై బిల్లులు ఆమోదం పొందినా ఫీజుల బిల్లును మాత్రం ఆమోదానికి పెట్ట లేదు. దీని వెనుక అంతర్య మేంటి? వ్యక్తిగత అంశాలపై సవాల్ విసురు కునేందుకు సమయం కేటాయించిన అధికార, ప్రధాన ప్రతిపక్షసభ్యులు లక్షల మందికి ఉపయోగపడే బిల్లు గురించి ఎందుకు మాటాడలేదు? కావాలనే పక్కన పడేశారా అన చర్చ ఇప్పుడు నడుస్తోంది. దీనికి జవాబు పాలకులే చెప్పాలి. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం పాఠశాలల ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని 2022 జనవరి 17న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆనాటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ, ఆచరణలో అడుగు కూడా ముందుకు పడలేదు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రస్తుత సర్కార్ రుసుములను కట్టడి వేసేందుకు కమిటీని ఏర్పాటు చేస్తామని 2024 సెప్టెంబర్‌లో ప్రకటించింది. రాష్ట్ర విద్యాకమిషన్ కూడా దీనికోసం చట్టం తీసుకురావాలని స్పష్టంగా సిఫార్సు చేసింది. అయినప్పటికీ అమల్లోకి రాకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధిపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.
ఒకవైపు విద్య వంటి ప్రాథమిక హక్కు విషయంలో ఇలా ఆలస్యం చేయడం అనేక అనార్థాలకు దారితీస్తుందని మేధావులు, విద్యావేత్తల అభిప్రాయం. ఇంకోవైపు, "అందరికీ అందుబాటులో నాణ్యమైన విద్య" అనే నినాదం ప్రజలను ఆకర్షించేలా ఉన్నప్పటికీ, వాస్తవ పరిస్థితులు దానికి విరుద్ధంగా కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి స్థాయిలో విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నామనే ప్రకటనలు వినిపిస్తున్నాయి. "యంగ్ ఇండియా" వంటి పేర్లతో కొత్త ప్రభుత్వ పాఠశాలల ప్రచారం జరగడం ఒకవైపు ఆశాజనకంగా కనిపించినా, టెక్నో, గ్లోబల్, ఒలింపియాడ్ వంటి పేర్లతో ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులతో దోచుకుంటున్నాయి. ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తూ ఫీజులు పెంచుకునేందుకు పాలకవర్గాలే అవకాశం కల్పిస్తున్నాయి. కొన్ని పాఠశాలలు అదనపు ఫీజులు, ప్రత్యేక కార్యక్రమాల పేరుతో మరింత భారాన్ని మోపుతు న్నాయి. దీనివల్ల మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ప్రభుత్వ పాఠశాలల స్థాయిని పెంచి, ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయమివ్వాలి.

# శ్రీకాకుళంలో పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అమలు

**- అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలకు నిషేధం**

**- ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు**



**నవతరం -శ్రీకాకుళం**

శ్రీకాకుళం సబ్-డివిజన్ పరిధిలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అమలులో ఉన్నట్లు టౌన్ డీఎస్పీ సి.హెచ్. వివేకానంద తెలిపారు.
ఈ మేరకు ముందస్తు పోలీసు అనుమతి లేకుండా ధర్నాలు, సభలు, ర్యాలీలు, నిరసనలు నిర్వహించడం నిషేధించబడింది. ప్రజలు గుంపులుగా కూడరాదని, సున్నిత ప్రాంతాల్లో అనుమతి లేని కార్యక్రమాలు చేపట్టవద్దని సూచించారు.
సామాజిక, ధార్మిక, రాజకీయ కార్యక్రమాల నిర్వహణకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని, ఆదేశాలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు సహకరించాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

# పునరుత్థాన ప్రభువు..!



కల్వరి గిరిపై
కరుణామయుడు
శిలువ వేయబడి...
రక్తధారలతో
లోక పాపాలను కడిగేయగా...!

మౌనమై నిలిచిన
ఆకాశం సాక్షిగా...
మరణం చీకటిలో
మానవ ఆశలు మసకబారగా..!

సమాధి గర్భంలో
సత్యం నిద్రించలేదే...
మూడవ దినాన
మృత్యుంజయుడై లేచినవాడు...!

మరణపు ముళ్లను విరిచి
రాక్షసత్వంతో రగిలే గుండెల్లో
రక్షణ జ్యోతిని వెలిగించినవాడు..!

"పాపుల కోసం ప్రాణాలర్పించిన
"ప్రేమ స్వరూపుడు ఆ ప్రభువే..!

"నేనే లోకానికి వెలుగు" అంటూ
"చీకట్లను చెదరగొట్టినవాడు...!
"నేనే మంచి గొర్రెల కాపరినంటూ
"శాంతి మార్గం చూపినవాడు...!

"దూషించే శత్రువులను
"ద్వేషించకు ప్రేమించమని...
శాంతిగీతం ఆలపించినవాడు...
పగా ప్రతీకారాలను దూరం చేసి...
మనుషుల హృదయాలలో ప్రేమ
జాలి
దయాదాక్షిణ్యపు విత్తనాల్ని
నాటినవాడు!

"ఎదుటివాని కంటిలో
"నలుసును తొలగించే ముందు
"నీ కంటిలోని దూలాన్ని
తొలిగించుకో...! "తరతరాలకు
తరగని ఆస్తులను
"ఆర్జించి గర్వంతో విర్రవీగే
ధనవంతుడు
"పరలోక రాజ్యంలో చేరుట కంటే
"సూదిబెజ్జాన ఒంటెదూరుట
సులభమని.!

"అడుగుడి
"మీకివ్వబడునని...
"వెదకుడి దొరుకునని...
"తట్టుడి తీయబడునని...!

"పాపం చేయనివారే ముందుగా
"వేశ్య పై రాయిని విసరాలని...
"మీ విశ్వాసమే మిమ్మల్ని
రక్షిస్తుందని...
"ఆరోగ్యవంతులకు
వైద్యుడక్కర్లేదని..!

"నమ్మిన వానికి
"సమస్తం సాధ్యమని...
"పర్వతాన్ని పెకలించి
"సముద్రంలో విసిరి వేయుట
సులభమని..
"కులమతాలకతీతంగా సకల
మానవాళికి
"సుఖ జీవన సూత్రాలను
ప్రబోధించిన...!

పరిశుద్ధుడు...
పాపుల రక్షకుడు...
పరమ పావనుడు...
ప్రభువైన ఏసుక్రీస్తు...
పునరుత్థానం పాపులకు పునర్జన్మే..!

ఆయన రక్తాన్ని చిందించి
అందించిన "క్షమా సత్య సందేశం"
ఈ మానవాళికి మరో
ఉషోదయమే...!



కవి రత్న
సాహిత్య ధీర,
సహస్ర కవి భూషణ్,
**పోలయ్య కూకట్లపల్లి,**
అత్తాపూర్, హైదరాబాద్

# బీసీల హక్కుల కోసం 'ధర్మ దీక్ష'

**నవతరం -శ్రీకాకుళం**

బీసీల న్యాయమైన హక్కుల సాధన కోసం బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ఏప్రిల్ 11 నుంచి "బీసీ ధర్మ దీక్ష" పేరుతో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ముందు ఉంచిన కీలక డిమాండ్లపై గడువు ముగిసినా స్పందన రాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.
మంగళగిరిలోని పూలే మండల్ భవన్ వేదికగా ఈ దీక్ష జరగనుంది. బీసీల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం ఇది చారిత్రాత్మక పోరాటమని పార్టీ నాయకులు పేర్కొన్నారు.
బీసీ రక్షణ చట్టం అమలు, అమరావతిలో భూమి కేటాయింపు, సమగ్ర కులగణన, 44% రిజర్వేషన్లు, బీసీ కార్పొరేషన్లకు నిధుల విడుదల వంటి ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.
ఈ ధర్మ దీక్షకు రాష్ట్రవ్యాప్తంగా బీసీ వర్గాలు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ సైనికులకు కిమ్స్ సేవలు త్వరలో

**నవతరం -శ్రీకాకుళం**

జిల్లా మాజీ సైనికులకు కిమ్స్ హాస్పిటల్ సేవలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. కిమ్స్ శ్రీకాకుళం మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గూడాన సోమేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఈ విషయం వెల్లడైంది. సదస్సులో హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్న వివిధ స్పెషలిస్టులను మాజీ సైనికులకు పరిచయం చేసి, వైద్య సేవల వివరాలను వివరించారు.
ఆరోగ్య సమస్యల సందర్భంలో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.
త్వరలో కిమ్స్ శ్రీకాకుళం ECHS (ఎక్స్ సర్వీస్ మెన్ కాంట్రిబ్యూటరీ హెల్త్ స్కీమ్) కు ఎంప్యానల్మెంట్ పొందనున్నట్లు యాజమాన్యం తెలిపింది. దీనిపై జిల్లా అధ్యక్షుడు పూర్ణచంద్రరావు కటకం హర్షం వ్యక్తం చేస్తూ, మాజీ సైనికుల తరఫున కిమ్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు, మాజీ సైనికులు, వీర నారీమణులు పాల్గొన్నారు.

# నేషనల్ ఛాంపియన్‌కు ఎమ్మెల్యే అభినందనలు

**నవతరం -పలాస**

మంగళూరులో జరిగిన మహిళల పవర్ లిఫ్టింగ్ పోటీలలో 69 కేజీల విభాగంలో 375 కేజీల బరువును ఎత్తి గోల్డ్ మెడల్ సాధించిన పలాసకు చెందిన జరా సిద్దిక్‌ను పలాస ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష అభినందించారు. ఎమ్మెల్యే కార్యాలయంలో ఆమెకు దుస్సాలువ కప్పి సత్కరించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు క్రీడల్లో రాణించడం గర్వకారణమని, పవర్ లిఫ్టింగ్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి పలాస యువతులు ఎదగాలని ఆకాంక్షించారు. అవసరమైన ప్రోత్సాహం ప్రభుత్వం నుంచి అందించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
ఈ విజయానికి భర్త, ఆర్టీసీ అసిస్టెంట్ ఇంజనీర్ హేమంత్ కిషోర్ ప్రోత్సాహం కీలకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# పాతపట్నంపై వంతెనకు 15 కోట్లు అదనంగా

**మొదటిపేజీ తరువాయి**

అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని రూపకల్పనలో మార్పులు చేసినట్లు మంత్రి తెలిపారు. గోడ నిర్మాణం స్థానంలో వంతెనను ఎత్తుగా నిర్మించే విధానం (వయాడక్ట్) అమలు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.
ఈ మార్పులతో భక్తులకు రాకపోకలు సులభతరం అవుతాయని, ఆలయ దర్శనానికి ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు. కేంద్ర రవాణా శాఖ సహకారంతో జాతీయ రహదారుల సంస్థ ద్వారా అదనపు నిధులు మంజూరైనట్లు తెలిపారు.

# అమరావతికి చట్టబద్ధత... రాజ్యాంగ విజయ ఫలితం

**నవతరం -శ్రీకాకుళం**

అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంట్ ఉభయ సభల్లో బిల్లు ఆమోదం పొందడం అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ మహత్తును చాటిచెప్పిందని ఏపీ విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పి.ఎం.జె. బాబు తెలిపారు. రాజధాని నిర్మాణానికి 29 వేల మంది రైతులు, అందులో దళితులు సహా, సుమారు 33 వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇవ్వడం దేశానికి గర్వకారణమ న్నారు. రైతుల త్యాగమే అమరావతి సాధనకు కారణమని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ కాలంలో అమరావతి రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, మహిళలతో కలిసి దీక్షలు చేసి రాజధాని సాధించారని గుర్తు చేశారు. పార్లమెంట్‌లో బిల్లుపై వైసీపీ ఎంపీలు వాకౌట్ చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు.
అమరావతి నిర్మాణ పనులు వేగంగా సాగి 2028 నాటికి పూర్తి కావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. క్వాంటం వ్యాలీ, పరిశ్రమలతో అమరావతి దేశంలో ప్రముఖ రాజధానిగా ఎదుగుతుందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలపై అసత్య ప్రచారాలు మానుకోవాలని సూచిస్తూ, కేంద్ర,రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధుల కృషిని కొనియాడారు.

# అమరావతి చట్టబద్ధత... ఆంధ్రుల ఆత్మగౌరవానికి గెలుపు

**నవతరం -శ్రీకాకుళం**

అమరావతి రాష్ట్ర రాజధానికి చట్టబద్ధత లభించడం ఆంధ్రుల ఆత్మగౌరవానికి గెలుపని, భవిష్యత్తు తరాలకు బంగారు బాట అని తెలుగుదేశం పార్టీ నాయకుడు మాదారపు వెంకటేష్ పేర్కొన్నారు. పార్లమెంట్‌లో అన్ని రాజకీయ పార్టీలు అమరావతికి మద్దతు ఇవ్వడం చారిత్రాత్మకమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వ ప్రతిభతో ఈ బిల్లు చట్టబద్ధత పొందిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కూటమి పార్టీలు, అమరావతి రైతులు, మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు.అమరావతి బిల్లుకు వ్యతిరేకంగా వైసీపీ వాకౌట్ చేయడం ప్రజలను అవమానించడమేనని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తు తరాల భద్రత కోసం రాజధాని నిర్మాణం కీలకమని పేర్కొన్నారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలు సరైన తీర్పు ఇస్తారని, అమరావతి అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని వెంకటేష్ స్పష్టం చేశారు.

# కాకినాడ జిల్లాలోని..... తొలి తిరుపతి - చదలవాడ శ్రీ శృంగార వల్లభ స్వామి ఆలయం



కాకినాడ జిల్లా పెద్దాపురం సమీపములోని చదలవాడ, తిరుపతి గ్రామంలో ఉన్న శృంగార వల్లభ స్వామి ఆలయం తొలి తిరుపతిగా ప్రసిద్ధి చెందింది. ఈ పురాతన ఆలయం 9వేల సంవత్సరాల నాటిదని తిరుమలకు ముందు ఎక్కడ వెంకటేశ్వర స్వామి వెలిశారని భక్తుల నమ్మకం ఇక్కడ స్వామి వారు శృంగార వల్లభునిగా చిరునవ్వుతో దర్శనమిస్తారు. ఇది తిరుమలకు ముందు వెలసిన క్షేత్రం కావడంతో దేనిని తొలి తిరపతి లేదా చదలవాడ తిరుపతి అని పిలుస్తారు. ఇక్కడ స్వామి వారి విగ్రహం నడుము వరకు మాత్రమే భూమిలో కనిపిస్తుంది. మిగిలిన భాగం భూగర్భంలో ఉందని నమ్ముతారు. శ్రీ శృంగార వల్లభ స్వామి వారు చిరునవ్వుతో చతుర్భుజాలతో శంకు చక్రాలతో దర్శనమిస్తారు. ఈ ఆలయాన్ని 12వ శతాబ్దానికి ముందే నిర్మించినట్లు ఆధారాలు ఉన్నాయి తూర్పు చాళుక్యులు రెడ్డి రాజులు ఈ ఆలయ అభివృద్ధికి తోడ్పడ్డారు. ఈ ఆలయం శ్రీ శృంగార వల్లభ స్వామికి అంకితం చేయబడింది. ప్రధాన దైవమైన శృంగార వల్లభ స్వామి చిరునవ్వుతో ఉన్న భంగిమలు చిత్రీకరించబడ్డారు. "శృంగార" అనే పేరుకు "అందమైన" అని అర్థం. భక్తుని శరీరాకృతిని బట్టి దైవం వివిధ పరిమాణాలలో కనిపిస్తుందని, ఇది వెంకటేశ్వర స్వామిగా విష్ణుమూర్తికి ప్రతీకగా నమ్ముతారు. ఈ ఆలయంలో శ్రీదేవి మరియు భూదేవి దేవతలు కూడా కొలువై ఉన్నారు. ఇందులో క్లిష్టమైన శాసనాలు మరియు శిల్పాలు ఉన్నాయి సంప్రదాయ వెంకటేశ్వర స్వామి చిత్రణకు భిన్నంగా ఈ దైవం యొక్క శంఖం మరియు చక్రం వేరే విధంగా అమర్చబడి ఉన్నాయి. శ్రీ శృంగార వల్లభ రాయ స్వామి ఆలయం ఈ ప్రాంతంలో వైష్ణవ మతానికి ఒక ముఖ్యమైన కేంద్రం స్థానిక గాథల ప్రకారం దేవుని వద్ద తలక్రిందులుగా ఉన్న శంఖం చక్రం ధ్రువ మహర్షికి దైవిక ఆశీర్వాదాలు ప్రతీక. ఈ ఆలయం వైఖానస ఆగమ సాంప్రదాయాన్ని అనుసరిస్తుంది.

ఈ ఆలయంలో శివునికి అంకితం చేయబడిన ఒక ఉపాయం మరియు ఆలయానికి ఆగ్నేయంగా బోధన భావి అనే చతురస్రాకారపు భావి కూడా ఉన్నది.

## స్థల పురాణ చరిత్ర

ఉత్థానపాదుడు అనే రాజుకు సురుచి, సునీతి అని ఇద్దరు భార్యలు ఉండేవారు.
పెద్దభార్య సునీతి కుమారుడు ధ్రువుడు.రాజు సురుచిని ఎక్కువగా ఇష్టపడటంతో సునీతి దాసీ జీవితాన్ని గడిపేది. ఓరోజు సురుచి కుమారుడైన ఉత్తముడు తండ్రి తొడపైన కూర్చోవడాన్నిచూసిన ధ్రువుడు తానూ తండ్రి వద్దకు వెళ్లేందుకు సిద్ధమయ్యాడట. అందుకు ఆగ్రహించిన సురుచి ధ్రువుడిని దూషించి పంపించేస్తుంది. దాంతో ధ్రువుడు తల్లి దగ్గరకు వెళ్లి బాధపడటంతో... తండ్రి ప్రేమను అందుకోవడంతోపాటు రాజుగా సింహాసనాన్ని అధిష్టించాలంటే విష్ణుమూర్తి అనుగ్రహాన్ని పొందమంటూ సలహా ఇచ్చిందట. దాంతో ధ్రువుడు స్వామికోసం తపస్సు చేసేందుకు అడవికి బయలుదేరా డట. అక్కడ నారదుడు నారాయణ మంత్రాన్ని ఉపదేశించడంతో ధ్రువుడు కఠిన తపస్సు చేయడం మొదలుపెట్టాడు. దానికి మెచ్చి విష్ణుమూర్తి సాక్షాత్కరించినప్పుడు స్వామి తేజస్సును చూసి ధ్రువుడు భయ పడ్డాడట. అప్పుడు విష్ణుమూర్తి ధ్రువుడితో 'నేనూ నీ అంతే ఉన్నాను కదా.' అంటూ ధ్రువుడిని అనుగ్రహించి ఆ తరువాత ఇక్కడే శిలారూపంలో ఉండిపోయాడని కథనం. విష్ణుమూర్తి ధ్రువుడితో నీ అంతే ఉన్నానని చెప్పడం వల్లే తనని దర్శించు కునే భక్తులు ఎన్ని అడుగుల ఎత్తులో ఉంటే.. స్వామి కూడా అంతే ఎత్తులో కనిపిస్తాడు.

## ఆలయ నిర్మాణం

ఈ ఆలయం సంప్రదాయ ద్రావిడ వాస్తు శైలిని అనుసరిస్తుంది. ప్రధాన ప్రవేశద్వారం నాలుగు స్తంభాలతో కూడిన ముఖద్వారాన్ని కలిగి ఉంది, లోపల ఆలయంలో 8 సున్నితంగా చెక్కబడిన స్తంభాలతో రంగ మండపం, 16 స్తంభాలతో ముఖ మండపం ఉన్నాయి. వీటిపై సుమారు 13 చారిత్రక శాసనాలు ఉన్నాయి ఈ స్తంభాలు విష్ణు మరియు కృష్ణుని జీవితాలలోని వృషాలతో సహా వివిధ పౌరాణిక ఇతివృత్తాలను వర్ణిస్తాయి. ఆలయ గర్భగుడిలో ప్రధాన దైవమైన శ్రీ శృంగార వల్లభరాయ స్వామి ఆయన భార్యలైన శ్రీదేవి భూదేవిలతో కలసి నిలబడి ఉన్న భంగిమలు కొలువై ఉన్నారు ఆ దైవం సుమారు నాలుగు అడుగుల ఎత్తు ఉంటుంది ఆలయం చుట్టూ ప్రదక్షిణ మార్గం ఏడు ద్వారాలతో కూడిన రాతి గోడలు ఉన్నాయి వాటిలో కొన్ని కాలక్రమేనా దెబ్బతిని వూడిపోయినాయి. ఆలయ శాసనాలు వివిధ దానాలను ముఖ్యంగా కపిలేశ్వర పుర రాయలు వంటి పాలకులు చేసిన భూదానాలను మరియు 15వ శతాబ్దంలో ప్రతాప వత్సవ అయ్యప్ప మహారాజు చేసిన విరాళాలను ప్రముఖంగా తెలియజేస్తున్నాయి. ఏడవ శతాబ్దము నుండి పాలించిన తూర్పు చాళుక్యులు ఆలయనిర్మాణం మరియు సాంస్కృతిక అభివృద్ధిని గలనీయంగా ప్రభావితం చేశారు. కుబ్జా విష్ణువర్ధనుడు వంటి ప్రముఖ పాలకులు ఈ ప్రాంతంలో అనేక ఆలయాలు స్థాపనకు దోహదపడ్డారు. చాళుక్య చోళులు పల్లవులు గజపతులు పెద్దాపురం చాళుకుల అగ్నికులాల స్థానిక జమీందారులు కూడా సహకరించారు. స్వామివారికి పటిక బెల్లం ముడుపులు

పటికబెల్లం ముడుపురూపంలో...

ఈ ఆలయంలో వేంకటేశ్వరుడు శృంగార వల్లభుడిగా కొలువుదీరి... చిరుమందహా సంతో భక్తులకు దర్శనమివ్వడం విశేషం. సాధారణంగా స్వామికి శంఖు చక్రాలు కుడి ఎడమవైపు ఉంటే... ఇక్కడ ఎడమ, కుడి వైపు కనిపిస్తాయి. స్వామి వెలసిన కొంత కాలానికి దేవతలు వచ్చి ఆల యాన్ని నిర్మించారనీ... శ్రీకృష్ణదేవరాయలు భూదేవి తామ్ర విగ్రహాన్ని ప్రతిష్ఠించాడనీ ఇక్కడున్న శిలాశాసనాల ద్వారా తెలుస్తుంది. శ్రీకృష్ణదేవరాయలు కాకుండా భోజమహారాజు, రుద్రమదేవి, పెద్దాపురం, పిఠాపురం సంస్థానాధీశులు, మహారాణులు ఈ స్వామిని దర్శించుకున్నారట. విక్టోరియా మహారాణి స్వామిని పూజించి వెండి కవచాన్ని చేయించిందనీ అంటారు. ఈ ఆలయ ప్రాంగణంలోనే శివ-వైష్ణవాలయాలు ఉన్నాయి. వివాహం కానివారు, సంతానం లేనివారూ, విద్య, ఉద్యోగ ప్రాప్తికోసం వచ్చేవారూ ఆలయం లోని బావి నీటితో స్నానాలు చేసి స్వామిని దర్శించుకుంటే అవి నెరవేరతాయని భక్తుల నమ్మకం. కోరికలు తీరిన భక్తులు స్వామికి పటిక బెల్లంతో తులాభారాన్ని సమర్పిస్తారు ఇక్కడ స్వామికి రోజువారీ చేసే పూజలతో పాటు శ్రీరామనవమి తర్వాత వచ్చే చైత్ర శుద్ధ ఏకాదశినాడు అంగరంగవైభవంగా కల్యాణాన్ని నిర్వహిస్తారు. అప్పటినుంచీ ఆరురోజులపాటు నిర్వహించే ఉత్సవాలను చూసేందుకు భక్తులు వివిధ ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకుంటారు. అలాగే ధనుర్మాసంలో నెలరోజులపాటు విశేషమైన పూజా కార్యక్రమాలనూ జరిపిస్తారు.

ఈ ఆలయం రాజమహేంద్రవరం మధురపూడి విమానాశ్రయం నుంచి 50 కి.మీ. దూరంలో ఉంటుంది.

రైల్లో రావాలనుకుంటే సామర్లకోట రైల్వే స్టేషన్లో దిగితే అక్కడినుంచి 10 కి.మీ. దూరంలో ఉండే ఆలయాన్ని చేరుకునేందుకు, పిఠాపురం నుంచి వచ్చేవారు దివిలి మీదుగా ఆలయానికి చేరుకోవాల్సి ఉంటుంది.

కిర్లంపూడి ప్రతిపాడు రహదారి ద్వారా,పెద్దాపురం, కాకినాడ మీదుగా ఆలయానికి చేరుకునేందుకు బస్సులు, ఆటోలు ఉంటాయి.



" కావ్యసుధ "
'వాఙ్మయ భూషణ'
" సాహితీ శిరోమణి "
" కవన సాగర "
'ఆధ్యాత్మిక సాహిత్య సామ్రాట్'
" ఆధ్యాత్మిక సాహితీ వ్యాస భూషణ్ "
9247313488 :
హయత్ నగర్ :
హైదరాబాదు

# రణబీర్ కు లేని హోదా యశ్ మీద ఎందుకు?



రణబీర్ కు లేని హోదా యశ్ మీద ఎందుకు? పాన్ ఇండియా స్టార్ యశ్ క్రేజ్ ఇప్పుడు మామూలుగా లేదు. 'కేజీఎఫ్' సిరీస్‌తో బాక్సాఫీస్ దగ్గర తన సత్తా చాటిన ఈ కన్నడ హీరో, ఇప్పుడు బాలీవుడ్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'రామాయణ'లో కీలక పాత్ర పోషిస్తున్నారు. నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ చిత్రంలో యశ్ రావణుడిగా కనిపించబోతున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాలో ఆయన కేవలం నటుడిగానే కాకుండా, నిర్మాణంలోనూ భాగస్వామిగా మారుతుండటం ఇప్పుడు ఫిల్మ్ నగర్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది నెక్స్ట్ హీరోగా రానున్న సినిమా 'టాక్సిక్' విషయంలో కూడా యశ్ కో ప్రొడ్యూసర్ కార్డ్ తీసుకున్నారు. ఇప్పుడు అదే పద్ధతిని 'రామాయణ'కు కూడా వర్తింపజేస్తున్నట్లు కనిపిస్తోంది. సాధారణంగా అగ్ర హీరోలు ఒక సినిమా కోసం భారీగా రెమ్యూనరేషన్ తీసుకుంటారు. కానీ యశ్ మాత్రం రూటు మార్చి లాభాల్లో వాటా తీసుకునేలా ఒప్పందాలు చేసుకుంటున్నారనే చర్చ నడుస్తోంది. తన 'మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్' బ్యానర్‌పై నమిత్ మల్హోత్రాతో కలిసి ఈ చిత్రాన్ని ఆయన నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో హీరోగా నటిస్తున్న రణబీర్ కపూర్ కు లేని నిర్మాత హోదా యశ్ కు దక్కడం వెనుక ఉన్న మతలబు ఏంటనేది ఇప్పుడు అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.
ముఖ్యంగా సౌత్ ఇండస్ట్రీలో రణబీర్ కంటే యశ్ కు క్రేజ్ ఎక్కువే. రామాయణం లాంటి కథను గ్లోబల్ మార్కెట్లోకి తీసుకెళ్లడంలో యశ్ మార్కెట్ వాల్యూని మేకర్స్ వాడుకోవాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే కేవలం నటుడిగానే పరిమితం కాకుండా, ప్రాజెక్టును ముందుకు నడిపించే ఒక కీలక భాగస్వామిగా ఆయనకు ఈ క్రెడిట్ ఇచ్చినట్లు సమాచారం.
ఇది ఆయన ఎదుగుదలకు నిదర్శనమని కొందరు అంటుంటే, రణబీర్ లాంటి స్టార్ కి ఇది దక్కకపోవడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. యశ్ తన సినిమాల విషయంలో చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. కేవలం ఒక సినిమా చేసి వెళ్ళిపోవడం కాకుండా, ఆ ప్రాజెక్ట్ క్వాలిటీలో తన పాత్ర ఉండాలని కోరుకుంటున్నారు. అందుకే నిర్మాణ పర్యవేక్షణలో కూడా భాగమవుతున్నారని తెలుస్తోంది. 'రామాయణ' లాంటి భారీ బడ్జెట్ తో కూడిన సినిమాలో నిర్మాతగా మారడం అంటే అది మామూలు విషయం కాదు. నటుడిగా ఎంత పారితోషికం తీసుకుంటున్నారనే దానికంటే, ఒక పార్ట్‌నర్‌గా ఆయనకున్న పట్టు ఇప్పుడు అందరినీ ఆలోచింపజేస్తోంది.
హాలీవుడ్ సంస్థ 'డిఎన్ఈజీ'తో యశ్ చేతులు కలపడం వల్ల సినిమాకు విదేశీ మార్కెట్ లో కూడా మంచి క్రేజ్ వచ్చే అవకాశం ఉంది.
సాయి పల్లవి, సన్నీ డియోల్ లాంటి ఇతర స్టార్స్ ఉన్నప్పటికీ, యశ్ కి ప్రాధాన్యత పెరగడం వెనుక ఆయనకున్న బిజినెస్ మైండ్ సెట్ కూడా ఒక కారణం కావొచ్చు. సినిమా సక్సెస్ అయితే లాభాల్లో భారీ వాటా దక్కుతుంది కాబట్టి, ఇది ఒక రకమైన స్మార్ట్ ఇన్వెస్ట్‌మెంట్ అని చెప్పొచ్చు. రణబీర్ కపూర్ కేవలం నటనపైనే దృష్టి పెట్టగా, యశ్ మాత్రం బిజినెస్ యాంగిల్‌లో కూడా రాణిస్తున్నారు. రామాయణ పార్ట్-1 దీపావళి 2026లో రాబోతోంది. మరి ఈ కో-ప్రొడ్యూసర్ ప్లాన్ బాక్సాఫీస్ దగ్గర ఆయనకు ఎలాంటి ఫలితాన్ని ఇస్తుందో వేచి చూడాలి.

# అవతార పురుషుడు.. రాముడొచ్చాడు



బాలీవుడ్ అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న రామాయణ ప్రాజెక్టు నుంచి ఎట్టకేలకు గ్లింప్స్ వచ్చింది. అవతార పురుషుడు, పురుషోత్తముడు రాముడ్ని హైలెట్ చేస్తూ విడుదలైన ఈ గ్లింప్స్‌లో రణబీర్ కపూర్ తన లుక్‌తో ఆకట్టుకున్నాడు. యానిమల్ లో కనిపించిన రణబీర్ ఇతడేనా అన్నంత సాత్వికంగా కనిపించాడు.
గ్లింప్స్‌లో విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. సినిమా భారీతనాన్ని గ్లింప్స్ చూపించాయి. అందరికీ తెలిసిన కథ కాబట్టి గ్లింప్స్‌లో స్టోరీ చెప్పాలనే ప్రయత్నం చేయలేదు. అయితే రాముడి పట్టాభిషేకంతో పాటు, వనవాసానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు.
వనవాసంలో భాగంగా రాక్షసులతో చేసిన యుద్ధాలను కూడా గ్లింప్స్‌లో ఎక్కువగా చూపించారు. ఈ దృశ్యాల్లో గ్రాఫిక్స్ కనువిందు చేస్తున్నాయి. మరోవైపు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌లో కూడా ఎంతో పరిణతి చూపించారు. ఇతిహాస ఔన్నత్యాన్ని కించపరచకుండా, పాత్రల్ని, వాతావరణాన్ని చూపించారు.
గ్లింప్స్‌లో మరికొన్ని ఇతర పాత్రల్ని కూడా చూపించినప్పటికీ అవి అంతగా హైలెట్ అవ్వలేదు.
నితీశ్ తివారి దర్శకత్వంలో నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్న ఈ సినిమా 2 భాగాలుగా రానుంది. మొత్తం ఖర్చు 4000 కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. తొలి భాగానికి 800 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు.

# అరణ్య ప్రార్ధన: "మాచన" స్పందన

## పొగాకు నియంత్రణ హీరోకు అదిలాబాద్ వేడుకోలు

అన్యం, పుణ్యం ఎరుగని మా బతుకులను పొగాకు అలవాటు చిద్రం చేస్తోంది.ఆ మహమ్మారి బారి నుంచి మమ్మల్ని రక్షించండీ..అని ఆదిలాబాద్ గిరిజనం ఓ స్వచ్ఛంద సంస్థ ను వేడుకున్నారు.సామాజిక భాధ్యత తో..గిరిజన కుటుంబాల కు తన వంతు సాయం చేస్తున్న నిఖిని వర్మ,ఈ సమస్య పై సానుకూలంగా స్పందించింది.పొగాకు నియంత్రణ కోసం మాచన రఘునందన్ ను ఆశ్రయించింది.
మీరు వస్తే..నే "పరివర్తన" సాధ్యం అంటూ..అర్థించింది.ఈ ఆహ్వానం మేరకు "మాచన" సమయానుకూలత అనుసారం ఆదిలాబాద్ వెళ్లనున్నారు.జన జీవితం లో గా.. ఓ అలవాటు గా..ఆ తర్వాత వ్యసనం మారి, వారి ఆరోగ్యాన్ని క్రూరంగా.. "నమిలేస్తున్న" పొగాకు కు ఎలా దూరంగా ఉండాలో..



చెప్పడానికి మాచన రఘునందన్ "యుద్ధ" శైలి మాత్రమే..ఈ మిషన్ పై "వన్ మ్యాన్ కమీషన్".

# "మా జీవితాన్ని మళ్లీ రాసిన కొత్త కథ."



మా ఊరు... ఒకప్పుడు ఎండిపోయిన నేల.పొలాల్లో పచ్చదనం కాదు... పగుళ్లు మాత్రమే కనిపించేవి.నేను రామయ్య... ఒక సాధారణ రైతు.మునుపు మా జీవితం ఎలా ఉందో చెప్పాలంటే...వాన పడితే పంట... పడకపోతే అప్పు.బోరు వేస్తే నీళ్లు రావు... కానీ అప్పు మాత్రం వస్తుంది.ఇంటి వాళ్ల కళ్లలో భయం... పిల్లల చదువు మధ్యలో ఆగిపోయే పరిస్థితి.ఒకసారి నా భార్య అడిగింది:"ఇలా ఎంతకాలం రామయ్య...?"ఆ ప్రశ్నకి నా దగ్గర సమాధానం లేదు.ఒక రోజు ఊరంతా ఒక్కసారిగా మారిపోయింది."కాళేశ్వరం నీళ్లు వస్తున్నాయట!" అని వినిపించింది.మొదట నమ్మలేదు...కానీ ఒక ఉదయం... మా కాలువలో నీళ్లు పరుగెత్తుతూ చూసినప్పుడు...నా కళ్లలో నీళ్లు వచ్చాయి.ఆ రోజు నేల పచ్చగా మారడం మొదలైంది...మా జీవితమూ అలాగే.మునుపు ఒక్క పంట కూడా కష్టంగా వేసేవాళ్లం.ఇప్పుడు సంవత్సరానికి రెండు, మూడు పంటలు వేస్తున్నాం.వరిపత్తికూరగాయలుమా పొలం ఇప్పుడు బంగారం లాగా మారింది.అప్పులు తగ్గాయి... ఆదాయం పెరిగింది.పిల్లలను మంచి స్కూల్‌లో చేర్పించాను.నా అమ్మ నవ్వింది... చాలా రోజుల తర్వాత.అది నాకు నిజమైన సంపద.ఒకసారి మా ఊరికి పెద్దవాళ్లు వచ్చారు.ఎవరో అడిగారు: "ఈ మార్పుకి కారణం ఎవరు?"నేను ఒక్క మాట చెప్పాను..."మా పొలంలో నీళ్లు కనిపిస్తున్నాయంటే...అది మా కళ్లలో ఆశ కనిపిస్తున్నట్టే.ఆ ఆశ ఇచ్చినవాడు ఖ. జష్ణుఅితీుంష్ట్రవఘుతీ ఝుశీ గారు."“మా లాంటి రైతు బతుకులు కూడా విలువైనవే అని చూపించాడు.మాకు భూమి ఉంది... కానీ జీవం ఇవ్వడానికి నీళ్లు కావాలి.ఆ నీళ్లు ఇచ్చిన వాడిని మేము ఎప్పటికీ మర్చిపోలేం."ఇప్పుడు నేను ఆకాశాన్ని చూసి వాన కోసం ఎదురు చూడను...నా పొలం చూసి గర్వపడుతున్నాను.కాళేశ్వరం ప్రాజెక్ట్... మా కోసం ఒక ప్రాజెక్ట్ కాదు...మా జీవితాన్ని మళ్లీ రాసిన కొత్త కథ.
మా ఊరు... ఒకప్పుడు ఎండిపోయిన నేల.పొలాల్లో పచ్చదనం కాదు... పగుళ్లు

మాత్రమే కనిపించేవి.నేను రామయ్య... ఒక సాధారణ రైతు.మునుపు మా జీవితం ఎలా ఉందో చెప్పాలంటే...వాన పడితే పంట... పడకపోతే అప్పు.బోరు వేస్తే నీళ్లు రావు... కానీ అప్పు మాత్రం వస్తుంది.ఇంటి వాళ్ల కళ్లలో భయం... పిల్లల చదువు మధ్యలో ఆగిపోయే పరిస్థితి.ఒకసారి నా భార్య అడిగింది:"ఇలా ఎంతకాలం రామయ్య...?"ఆ ప్రశ్నకి నా దగ్గర సమాధానం లేదు.ఒక రోజు ఊరంతా ఒక్కసారిగా మారిపోయింది."కాళేశ్వరం నీళ్లు వస్తున్నాయట!" అని వినిపించింది.మొదట నమ్మలేదు...కానీ ఒక ఉదయం... మా కాలువలో నీళ్లు పరుగెత్తుతూ చూసినప్పుడు...నా కళ్లలో నీళ్లు వచ్చాయి.ఆ రోజు నేల పచ్చగా మారడం మొదలైంది...మా జీవితమూ అలాగే.మునుపు ఒక్క పంట కూడా కష్టంగా వేసేవాళ్లం.ఇప్పుడు సంవత్సరానికి రెండు, మూడు పంటలు వేస్తున్నాం.వరిపత్తికూరగాయలుమా పొలం ఇప్పుడు బంగారం లాగా మారింది.అప్పులు తగ్గాయి... ఆదాయం పెరిగింది.పిల్లలను మంచి స్కూల్‌లో చేర్పించాను.నా అమ్మ నవ్వింది... చాలా రోజుల తర్వాత.అది నాకు నిజమైన సంపద.ఒకసారి మా ఊరికి పెద్దవాళ్లు వచ్చారు.ఎవరో అడిగారు: "ఈ మార్పుకి కారణం ఎవరు?"నేను ఒక్క మాట చెప్పాను..."మా పొలంలో నీళ్లు కనిపిస్తున్నాయంటే...అది మా కళ్లలో ఆశ కనిపిస్తున్నట్టే.ఆ ఆశ ఇచ్చినవాడు ఖ. జష్ణుఅితీుంష్ట్రవఘుతీ ఝుశీ గారు."“మా లాంటి రైతు బతుకులు కూడా విలువైనవే అని చూపించాడు.మాకు భూమి ఉంది... కానీ జీవం ఇవ్వడానికి నీళ్లు కావాలి.ఆ నీళ్లు ఇచ్చిన వాడిని మేము ఎప్పటికీ మర్చిపోలేం."ఇప్పుడు నేను ఆకాశాన్ని చూసి వాన కోసం ఎదురు చూడను...నా పొలం చూసి గర్వపడుతున్నాను.కాళేశ్వరం ప్రాజెక్ట్... మా కోసం ఒక ప్రాజెక్ట్ కాదు...మా జీవితాన్ని మళ్లీ రాసిన కొత్త కథ.

రచన: తేరాల రాజేంద్ర ప్రసాద్
హైదరాబాద్ 500037
చరవాణి: 9059973127

## ఓటరు జాబితా సవరణపై

# బీజేపీ కార్యశాల

### - ఎస్ఐఆర్ కార్యక్రమంపై సమగ్ర అవగాహన
### - బూత్ స్థాయిలో పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం



**నవతర-శ్రీకాకుళం**

శ్రీకాకుళం జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పై జిల్లా స్థాయి కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి సురేంద్రమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు.
ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో చేరేలా చేయడం, లోపాలను సరిచేయడం, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. అలాగే బూత్ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ మోర్చాల ప్రతినిధులు, బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగుల బకాయిల చెల్లింపుపై హర్షం

**7,000 కోట్ల బకాయిల చెల్లింపుకు స్వాగతం పెండింగ్ సమస్యలు త్వరగా పరిష్కరించాలన్న విజ్ఞప్తి**



హనుమంతు సాయిరాం జిల్లా అధ్యక్షులు | రాయి వేణు గోపాల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు | చల్లా శ్రీనివాసరావు జిల్లా కార్యదర్శి

**నవతర-శ్రీకాకుళం**
ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన సుమారు 7 వేల కోట్ల రూపాయల బకాయిల చెల్లింపుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీఎన్జీవోజీ) నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ చెల్లింపులో సాధారణ భవిష్య నిధి (జీపీఎఫ్), జీవిత బీమా (ఏపీజీఎల్ఐ), సమూహ బీమా, వైద్య ఖర్చుల బిల్లులు, విరమణ చేసిన ఉద్యోగుల గ్రాట్యుటీ, సెలవుల నగదీకరణ బకాయిలు, పోలీసు సిబ్బందికి సంబంధించిన బకాయిలు ఉన్నట్లు తెలిపారు. అలాగే వేతన సంఘం అధ్యక్షుడిని త్వరగా నియమించాలని, సేవలో ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న సెలవుల నగదీకరణ బకాయిలను కూడా చెల్లింపులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉద్యోగుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ, గత బకాయిలను చెల్లించేందుకు చర్యలు తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# జూనియర్ సివిల్ జడ్జిగా సాయి సృజన ఎంపిక

### - టెక్కలి సైనిక్ నగర్ యువతికి విశేష గుర్తింపు
### - ఏపీ హైకోర్టు ఫలితాల్లో విజయానికి ప్రశంసలు



**నవతరం-టెక్కలి**

టెక్కలి సైనిక్ నగర్‌కు చెందిన మార్పు సాయి సృజన జూనియర్ సివిల్ జడ్జి పదవికి ఎంపికయ్యారు. ఏప్రిల్ 2న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విడుదల చేసిన ఫలితాల్లో ఆమె ఈ విజయాన్ని సాధించారు.
సాయి సృజన టెక్కలిలో ప్రాథమిక, ఉన్నత విద్య పూర్తిచేసి, విజయవాడలో ఇంటర్, హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ కాలేజీలో డిగ్రీ, ఢిల్లీ విశ్వవిద్యాలయంలో న్యాయ విద్య (బి.ఎల్) పూర్తి చేశారు. సత్యసాయి బాలవికాస్ విద్యార్థినిగా, గురువుగా కూడా గుర్తింపు పొందారు.ఆమె తండ్రి నారాయణమూర్తి ఆంగ్ల ఉపాధ్యాయులు కాగా, తల్లి ఝాన్సీ లక్ష్మి గృహిణి. సోదరి శ్వేతా లావణ్య కూడా న్యాయ విద్య పూర్తి చేశారు.
సాయి సృజన సాధించిన విజయంపై పలువురు అభినందనలు తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు గారు, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గారు, రాష్ట్ర మంత్రివర్యులు కింజరాపు అచ్చం నాయుడు గారు మరియు శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గోండు శంకర్ గారి ఆదేశాల మేరకు 15వ డివిజన్లో ఇంచార్జ్ ఇప్పిలి తిరుమల రావు గారు ఆధ్వర్యంలో మన రాష్ట్ర రాజధాని అమరావతి గా ప్రకటించిన శుభ సందర్భంలో కొవ్వొత్తుల ర్యాలీ చేయడం జరిగినది.

**నవతర-శ్రీకాకుళం**



# ఇది తినాలా... లేక చూస్తూనే ఉండాలా?




చిన్న పుచ్చకాయలో
చిరునవ్వు దాగి ఉంది...
పచ్చని గూటిలో
ఎర్రని హృదయం వెలుగుతోంది...

ఒక చిన్న ముక్క తీసినా
అది కోపం పెట్టుకోదు...
మరింత తీయదనంతో
మనసును గెలుచుకుంటుంది...

బాల్యంలా అమాయకంగా
చిన్న నవ్వుతో పలుకుతుంది...
"జీవితం కూడా ఇలా ఉండాలి
ఇవ్వడంలోనే ఆనందం ఉంది..."

చిన్నదైనా
పెద్ద పాఠం చెబుతోంది...
ఈ పుచ్చకాయ నవ్వు.

రచన: తేరాల రాజేంద్ర ప్రసాద్
చరవాణి:9297109223
మీసేవ BJR నగర్,
Hyderabad -37

Printed by **SIRIGIRI VARADARAJU**, and published by **SIRIGIRI VARADARAJU**, on behalf of **SIRIGIRI VARADARAJU**, and printed at : Kranthi Publications, D.No.2-504/1, **Aditya Nagar** Colony, **Arasavilli,** Srikakulam,Srikakulam dist. ANDHRA PRADESH STATE - 532 401, **Published at :** Kranthi Publications, D.No.2-504/1, Srikakulam dist. ANDHRA PRADESH STATE - 532 401, Editor : **SIRIGIRI VARADARAJU**, Email: navataramraju@gmail.com, **Cell : 9959007255, 8340844777**